ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.27.05.25 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో ఆధార్-ఈ సంతకం వ్యవస్థను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.
2. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో కోవిడ్ కేసులు నమోదువుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్ అధికారులను ఆదేశించారు.
3. భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శమని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.
4. రాగల వారం రోజుల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపారు.

-----------------------------

**PONGULETI ON E SANTAKAM**

రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆధార్ -ఈ సంతకం వ్యవస్థను ప్రవేశపెట్టాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ విధానంతో 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని ఆయన అన్నారు. ఆయన నిన్న సచివాలయంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్

శాఖ ఐజీ జ్యోతి బుద్ధప్రకాశ్ తో సమీక్ష నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచిలో ఆధార్-ఈ సంతకం వ్యవస్థను తక్షణమే అమలవుతుందని, త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి రహిత, పారదర్శక, రిజిస్ట్రేషన్ కోసం జూన్ 2 నుంచి స్లాట్ బుకింగ్ విధానం అమలు చేస్తామని మంత్రి తెలిపారు.

**DESK**

----------------------------

**RAJA NARASIMHA ON COVID REVIEW**

దేశంలోని వివిధ రాష్ట్రాల్లో కోవిడ్ కేసులు నమోదువుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్ అధికారులను ఆదేశించారు. ఆయన నిన్న పలు కేంద్ర సంస్థలకు చెందిన అధికారులతో సమావేశమై కోవిడ్ పై సమీక్షించారు. ఈ సమావేశానికి సీసీఎంబీ డైరెక్టర్ వినయ్ నందికూరి, బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ అభిషేక్ అరోరా, సెంటర్ ఫర్ డీఎన్ఏ, ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ డైరెక్టర్ ఉల్లాస్ కొల్తూర్ సీతారాం, ఐసీఎంఆర్ ఎన్ఐఎన్ శాస్త్రవేత్త సుదీప్ ఘోష్ హాజరయ్యారు. నిపుణులంతా భారత్ సహా ఇతర దేశాల్లో ఉన్న పరిస్థితులను మంత్రికి వివరించారు.. కొవిడ్‌తో ఇప్పటికైతే ప్రమాదమేమీ లేదని మంత్రి తెలిపారు.

**DESK**

--------------------------

**KMM COVID WARD**

ఖమ్మం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఈరోజు నుంచి కోవిడ్ ప్రత్యేక వార్డు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇరవై పడకలతో ఈ వార్డును ఏర్పాటు చేయగా, అనుమానిత కేసులు ఉంటే వారికి

చికిత్స చేయనున్నారు. మరిన్ని వివరాలను మా ఖమ్మం విలేకరు ఫణి కుమార్ అందిస్తారు.

**--------- వాయిస్ కాస్ట్ ----------**

**PTC, khammam**

-------------------

**GOV VISHNUDEV VARMA**

మన దేశ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శం అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. అంతర్జాతీయ సంగీత సమ్మేళనాన్ని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హైదరాబాద్ ఐఐటీలో నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.... భారత దేశ సంస్కృతి సంపాదాయాలలోనే సమాఖ్య విధానం ,ధర్మం, ఉందని అన్నారు. భారతదేశం 5 వేల సంవత్సరాల చరిత్ర కల్గి ఉందని..... కల్చర్ ఫెస్ట్ అనేది ఒక ఉద్యమంగా కొనసాగుతుందన్నారు. జూన్ 1వ తేదీవరకు జరిగే ఈ ఫెస్ట్ లో దేశ వ్యాప్తంగా వివిధ కళలో ప్రముఖులైన సుమారు 240 మంది కళాకారులు పాల్గొంటున్నారు.

**PTC SANGAREDDY**

-------------------

**WYRA EX MLA DIED**

ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ గుండెపోటుతో కన్నుమూశారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన ఎమ్మెల్యేగా గెలిచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం ఆయన బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇంఛార్జిగా వున్నారు. నాలుగురోజుల క్రితం అస్వస్థతకు గురవటంతో కుటుంబ

సభ్యులు ఆయన్ను హైదరాబాద్ లోని ఒక ప్రవేట్ ఆస్పత్రిలో చేర్చి చికిత్స చేయిస్తున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మదన్ లాల్ ఈ ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. కాగా బాణోత్ మదన్ లాల్ అకాల మరణం పట్ల మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం తెలిపారు.

**PTC, khammam**

------------------------

**BRS JAGADEESH REDDY**

రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని మాజీ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ శాసన సభ్యుడు జగదీశ్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆయన సూర్యాపేటలో విలేకరులతో మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం అవినీతి విషయంలోనే అద్భుత ప్రగతి సాధిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి చర్యలను ప్రశ్నిస్తున్న నాయకులకు నోటీసులు ఇచ్చి భయ పెట్టాలని చూస్తున్నారని జగదీష్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన చేష్టలతో రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని ఆయన అన్నారు.

**DESK**

---------------------

BREAK

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-------------------

**MAOIST LETTER**

నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు ను పోలీసులు సజీవంగానే పట్టుకుని కాల్చిచంపారని ఆ పార్టీ ఆరోపించింది. ఈ మేరకు ఆ పార్టీ దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ అధికార ప్రతినిధి వికల్ప్ పేరుతో ఒక ప్రకటన విడుదల చేశారు. లొంగిపోయిన కొందరు మావోయిస్టులు ఇచ్చిన సమాచారంతోనే పోలీసులు ఛత్తీస్ ఘ డ్ -నారాయణపూర్ జిల్లా, అబూజ్ మ డ్.... ప్రాంతంలో ఈనెల 21న జరిగిన ఎన్ కౌంటర్ లో నంబాల కేశవరావుతో సహా మొత్తం 27 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయినట్టు వెల్లడించింది.

**PTC RJSRCL**

------------------

**NLG JATEEYA KUTUMBA PRAYOJANA SCHEME**

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లో జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం పంపించిన రైతు ఆత్మహత్యల జాబితా, ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా వచ్చిన వితంతు పెన్షన్ కుటుంబాల జాబితా ఆధారంగా జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హుల జాబితాను రూపొందించాలని అన్నారు.

**PTC NLG**

----------------------

**ASFBD MINORITY SAKHA**

జిల్లాలోని మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా మైనారిటీ సంక్షేమ శాఖ పని చేస్తోందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ నదీమ్ అన్నారు. మైనారిటీ విద్యా సంస్థల్లో అడ్మిషన్లకు సంబంధించిన గోడ పత్రికను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మైనారిటీ శాఖ అధికారి ఆకాశవాణి తో మాట్లాడుతూ ......

**----------- అబ్దుల్ నదీమ్ బైట్ ------------**

**పీటీసీ ఆసిఫాబాద్**

------------------------

**MONSOONS**

రాగల వారం రోజుల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలిపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్ర అధికారులు తెలిపారు. నైరుతి రుతు పవనాలు అనుకున్న సమయానికంటే ముందే నిన్న రాష్ట్రంలోని ప్రవేశించాయని.. రుతుపవనాలు మహబూబ్‌నగర్ తో సహా ఏడు జిల్లాలలో ప్రవేశించాయని... ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఒకటి రెండు రోజుల్లో రాష్ట్రం అంతటా వ్యాపించే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రతి సంవత్సరం, సాధారణంగా, నైరుతి రుతుపవనాలు జూన్ 10వ తేదీన తెలంగాణలోకి ప్రవేశిస్తాయి. కాగా రాగన 3 రోజుల్లో రాష్ట్రంలో సాధారణం కంటే 7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదు అవుతాయని అధికారులు అంచనా వేశారు.

**MSL**

--------------------

**BDD KTDM PALM OIL**

భద్రాద్రి కొత్తగూడెం  జిల్లా వ్యాప్తంగా పామాయిల్ సాగు పెంచేందుకు ఉద్యానవన శాఖ అధికారులు కృషి చేస్తున్నారు.  మండలాల వారీగా గ్రామసభలు ఏర్పాటు చేసి.. పామాయిల్ సాగు వల్ల కలిగే లాభాలను రైతులకు వివరిస్తున్నారు. పామాయిల్ సాగుపై మరిన్ని వివరాలను ఉద్యానవన శాఖ అధికారి కిషోర్ మా ఆకాశవాణి ప్రతినిధి హరికృష్ణకి వివరిస్తూ.....

**------- కిషోర్   బైట్ ------**

**PTC BDD KTDM**

----------------------

**RJSRCL PODU AGRI**

పోడు భూములను సాగులోకి  తీసుకొచ్చి వాటిలో విభిన్న పంటలు సాగు చేసేందుకు ప్రభుత్వం 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని ప్రారంభించింది. దీని వల్ల రాజన్న సిరిసిల్ల జిల్లాలో   1,747 మంది రైతులు  లబ్ధి పొందనున్నట్లు  గిరిజన సంక్షేమ శాఖ  అధికారులు తెలిపారు.  జూన్ 25 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు,  భూముల అభివృద్ధి, బోరుబావుల తవ్వకం, సోలార్ పంపు సెట్ ల  ఏర్పాట్లు తదితర పనులు అన్ని పూర్తి చేయనున్నట్టు అధికారులు తెలిపారు.

**PTC RJSRCL**

----------------------